

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,6 ఆగస్టు 2025

8 పేజీలు


## గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి

**- నిర్మాణ పనులు వేగవంతం చేయాలి - అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జిల్లాలో గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి గృహ నిర్మాణాలు,అన్నా క్యాంటీన్లు, పీ4,పోస్టర్ అడాప్షన్, నవోదయం వంటిఅంశాలపై సమావేశంలో నిర్వహించారు. క్షేత్రస్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణశాఖ పనితీరును మెరుగుపరుచుకుంటూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.నిర్మాణపనులకు అవసరమైనంత ఇసుక, సిమెంటు,ఇతర మెటీరియల్ జిల్లాలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.గృహ నిర్మాణాలపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేకదృష్టి పెట్టి,లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వారం వారం లక్ష్యం నిర్దేశించుకుని తప్పనిసరిగా స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టంచేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ల పనితీరుపై రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. పేద ప్రజల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్ల పనితీరును మెరుగుపరిచేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. తమ పరిధిలోని అన్నా క్యాంటీలను తరచుగా తనిఖీలు నిర్వహించి పారిశుధ్యం,తాగునీరు,సమయానికి ఆహారం అందించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన

- తరువాయి 2లో..




## 5 రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

**- రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లే వెసులుబాటు**

**- ఆధార్,ఓటర్, రేషన్ కార్డుల్లో ఏది చూపించినా చాలు**

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణం ప్రారంభం కానుంది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో ఉచిత ప్రయాణం అవకాశం ప్రభుత్వం కల్పించనుంది. ఆధార్, ఓటర్, రేషన్ కార్డుల్ని గుర్తింపు కార్డులుగా పరిగణించనున్నారు. ఈమేరకు ఈనెల 6న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం

- తరువాయి 2లో..



## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**-రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**-పేద ప్రజలకు అండగా ఉంటున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్**

**పెరవలి,మేజర్‌న్యూస్ :** సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆగస్టు 5వ తేదీ మంగళవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పెరవలి మండలం, నిడదవోలు మండలం, ఉండ్రాజవరం మండలాలకు చెందిన 43 మంది బాధిత లబ్ధిదారులకు వైద్య సేవలు నిమిత్తం రూ.30,31,151 లు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక ఎల్వోసీ లెటర్ అందజేశారు.అందులో 42 మంది లబ్ధిదారులకు రూ. 23,31,151 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.7 లక్షల విలువైన ఎల్వోసీ సిఫారసు లెటర్‌ను మంత్రి దుర్గేష్ అందించారు. ఇప్పటివరకు 12నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో 235 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీల ద్వారా రూ.2,14,74,593 ల లబ్ధి చేకూర్చామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. దీన్ని బట్టి చూస్తే పేద ప్రజల ఆరోగ్యం గురించి కూటమి ప్రభుత్వం ఎంత తపన పడుతుందో ఈఅంకెలు నిదర్శనమన్నారు.పేదల ఆరోగ్యానికి

- తరువాయి 2లో..

## ఆగస్టు 15 లోపు బంగారు కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయండి..

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల సాధన కోసం భాగస్వామ్యం కావాలి**


**- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా 'పిఫోర్' కార్యక్రమం పురోగమించాలి -కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఆగస్టు 15 లోపు బంగారు కుటుంబాల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పి4 సర్వే పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, 2029 నాటికి పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

- తరువాయి 2లో..

## సీఎం వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పేదరిక నిర్మూలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో పావర్టీ పీ4 కార్యక్రమం అమలులో భాగంగా మంగళవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారామాట్లాడారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే కొండబాబు హాజరయ్యారు. బంగారు కుటుంబాలను

- తరువాయి 2లో..

# సమాజసేవే పరమావధి కావాలి- ఎమ్మెల్యే కొండబాబు



- సేవా కార్యక్రమాలతో చేయూత రవి జన్మదినోత్సవ వేడుకలు
- ప్రముఖుల సమక్షంలో పి-ఫోర్

**కాకినాడ,మేజర్‌న్యూస్** : చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా సామాజిక సేవా కార్యక్రమాలతో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి చేయూత సంస్థ కార్యదర్శి అలీమ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కాకినాడ అర్బన్ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్.రావు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన, లంక సాయిబాబు, వనమాడి మోహన్ పాల్గొన్నారు. తొలుత స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కొండబాబుతోపాటు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ ఎస్వీఎస్ రావు లాంచనంగా ప్రారంభించారు. 16సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ రాజశేఖర్ ప్రారంభించారు. 3 అంబులెన్స్ సర్వీస్‌ను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు. మహిళలకు ఉపాధి నిమిత్తం కొత్త కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా అతిథులు చేతుల మీదుగా అందజేశారు. పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖుల చేతుల మీదుగా సుమారు 80 మందికి అందజేశారు. రోటరీ డిస్ట్రిక్ట్ తరపున విద్యార్థులందరికీ నోటు పుస్తకాలను రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పంపిణీ చేశారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జన్మదినోత్సవ వేడుకలు సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించుకోవడం గొప్ప విషయంగా కొనియాడుతూ చేయూత రవి స్థాపించిన సంస్థ మరింతగా వృద్ధి చెందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించడం బాధ్యతగా భావించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ బంగారు కుటుంబ కార్యక్రమంలో భాగస్వావలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఆర్భాటాలకు పోకుండా నగదును సామాజిక సేవకు ఖర్చు చేయడం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా చేయూత రవి ఉన్నారని కొనియాడారు. ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. చేయూత సంస్థ నిర్వహణకు రోటరీ గోల్డెన్ జూబ్లీ భవనాన్ని అందజేయడం వల్ల ఎంతోమంది పిల్లలకు తద్వారా కుటుంబాలకు మేలు చేశారని నూతన భవన నిర్మాణానికి అవసరమైన స్థలం మంజూరు చేయడానికి తప్పక కృషి చేస్తామని అప్పటివరకు భవనాన్ని వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా డాక్టర్ రావు, డాక్టర్ గోపి లను ఎమ్మెల్యే కొండబాబు కోరారు.చేయూత సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ద్వారా సమాజంలో అనాధలు మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని నేడు 70 మంది దాకా ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అని ఉచితంగా సమకూర్చడం వల్ల మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఏర్పడిందని ధన్యవాదాలు తెలుపుకున్నారు. శాసనసభ్యులు కొండబాబు పి ఫోర్ పథకానికి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారని అందులో భాగంగా నలుగురిని దత్తత తీసుకున్నట్లు ఆ పిల్లల్ని శాసనసభ్యులు సమక్షంలో చేయూత రవి అధికారికంగా ప్రకటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 శాసనసభ నియోజకవర్గాలలో తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## పోలీస్ సెలక్షన్స్ ఫలితాలలో, పోలీస్ కానిస్టేబుల్స్‌గా 15 మంది ఎంపిక

– ఎంపికైన హెూంగార్డ్స్‌ను అభినందించిన కాకినాడ జిల్లా ఎస్పీ



**కాకినాడ, మేజర్‌న్యూస్** : పోలీస్ కానిస్టేబుల్ గా విజయం సాధించిన 15 మంది హెూమ్ గార్డ్స్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పోలీస్ కానిస్టేబుల్స్‌గా విజయం సాధించిన 15 మంది హెూంగార్డ్స్ మాట్లాడుతూ, మాకు చదువుకోవడానికి, శ్యామ్ ఇనిస్టిట్యూట్ నుండి మెటీరియల్స్ తెప్పించి, ఇచ్చి,మాకు చదువుకోవడానికి, రెస్ట్ కూడా ఇచ్చి,మావిజయాలకు దోహదం చేసిన, కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, బిందు మాధవ్‌కు ధన్యవాదాలు చెప్పుకుంటున్నామని తెలిపి, పోలీస్ కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయిన హెూంగార్డ్స్ జిల్లా ఎస్పీని సత్కరించినారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ, పోలీస్ కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరినీ, పేరుపేరునా అభినందిస్తూ, మీరు ఇంకా ముందు ముందు ఇంకా మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని, ఉన్నత స్థాయికి వెళ్లాలని తెలుపుతూ, 9 నెలల శిక్షణలో బాగా నేర్చుకుని, జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచించారు.ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, ఏఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఎస్‌బి డిఎస్‌పి,డీఎస్పీ ఏఆర్ శ్రీహరిరావు, హెూంగార్డ్సు ఆర్ఐ ఎమ్.నరసింహమూర్తి మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో లెక్చరర్లను నియమించాలి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : దామనపల్లి ఆశ్రమ జూనియర్ కళాశాలలో తక్షణమే లెక్చరర్స్‌ను నియమించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేసారు.అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని దేవీపట్నం మండలం దామనపల్లి (ముసుళ్ళ కుంట) ఆశ్రమ జూనియర్ కళాశాలలో తక్షణమే లెక్చరర్స్ ను నియమించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కంగల శ్రీనివాసు మాట్లాడుతూ దామనపల్లి ఆశ్రమ జూనియర్ కళాశాల బాలికలు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ చదువుతున్న మొత్తం 62 మంది ఎంపీసీ, బైపీసి చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా నేటికీ లెక్చరర్స్ ను నియమించలేదన్నారు. జూనియర్ కళాశాలలో కష్టతరమైన గ్రూప్ లలో ఎంపీసీ, బై,పి,సి చదువుతున్న విద్యార్థులు ఉన్నారని, లెక్షరర్స్ నియమించకపోవడంతో విద్యార్థినుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందన్నారు. ఇప్పటికైనా రంపచోడవరం ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆశ్రమ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ ను నియమించి విద్యార్థినులు భవిష్యత్ కాపాడాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్, యలగాడ నాగేశ్వరావు, పొడియం పండుదొర, డి.కనక దుర్గ, తుర్రం జగదీష్ దొర పాల్గొన్నారు.××

## ఆగస్టు 15 లోపు బంగారు కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయండి..

మొదటిపేజి తరువాయి

పి.4 కార్యక్రమం ద్వారా సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించి, పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 66 వేల బంగారు కుటుంబాలను గుర్తించాల్సిన లక్ష్యం నిర్దేశించగా,ఇప్పటివరకు 60 వేల కుటుంబాలను గుర్తించామన్నారు. ఆయా కుటుంబాలను ఐదువేల కుటుంబాలకు మార్గదర్శకులను మ్యాపింగ్ చేశామని తెలిపారు. మిగిలిన బంగారు కుటుంబాలను కూడా ఆగస్టు 15లోపు గుర్తించి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఈ మేరకు బిఫోర్ "నీడ్ బేస్డ్" సర్వేను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల సమన్వయంతో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి 25 కుటుంబాలకు ఒక గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిని నియమించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని,నెలలో మూడుసార్లు ముఖ్యమంత్రి స్వయంగా సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో మ్యాపింగ్ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్షేత్ర స్థాయిలో సిబ్బందికి తగిన మార్గదర్శకం చేయాలని సూచించారు. బొమ్మూరు లోని కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి, సీపీఓ ఎల్. అప్పలకొండ, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, డిఎల్డీవో పి వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి, డి ఐ పి ఆర్వో కె. లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజి తరువాయి

పోస్టర్ అడాప్షన్(తాత్కాలిక దత్తతు) కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం కింద రెండు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను దత్తత ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు అయ్యేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 12నుంచి 20 వరకువారం రోజులపాటు డీవార్మింగ్‌కింద పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలుపంపిణీ చేయాలన్నారు.ఇందుకు వైద్య ఆరోగ్యం, అంగన్వాడి, విద్య, ఇంటర్మీడియట్ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పిల్లలందరు నులిపురుగు మాత్రలు వేసుకునేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా నాటుసారా,మద్యం తయారీని అరికట్టేందుకునవోదయం కార్యక్రమానికి వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నాటుసారా తయారు చేసే వ్యక్తులను కఠినంగా శిక్షించడంతోపాటు వాటి నుంచి వారిని తప్పించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక అసమానతలను తొలగించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా అమలు అయ్యేలా అధికారులు కృషిచేయాలన్నారు.బంగార కుటుంబాలకు అనుగుణంగా మార్గదర్శకులను గుర్తించాలన్నారు.తమ పరిధిలోని సంపన్నులకు అవగాహన కల్పించి స్వచ్ఛందంగా దత్తత స్వీకరించేలా క్షేత్రస్థాయి అధికారులు చొరవ చెప్పాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.సమావేశంలో డీఆర్వో వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 5 రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

మొదటిపేజి తరువాయి

లభించనుంది.రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆయా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు.ఎలాంటి వయోపరిమితీ లేదు.రాష్ట్ర సరిహద్దులవరకూ ఉచిత ప్రయాణం వర్తిస్తుంది.దీని వల్ల ప్రభుత్వంపై ఏడాదికి రూ.1,950కోట్ల భారంపడ నుంది. మొత్తం బస్సుల్లో 74శాతం అంటే 6,700 బస్సులు దీని కోసం చంద్రబాబు ప్రభుత్వం కేటాయించారు.భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టు త్వరలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు కూడా కొనుగోలు చేయనున్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మొదటిపేజి తరువాయి

సీఎంఆర్ఎఫ్ సంజీవని లాంటిదని,పేదలకు సీఎంఆర్ఎఫ్‌తో భరోసాకలుగుతుందని, నిరుపేదల ప్రాణాలు కాపాడుతోందని వెల్లడించారు.రాష్ట్రంలో పేద ప్రజలకు విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని మంత్రి దుర్గేష్ అన్నారు. నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యం విషయంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు దరఖాస్తు అందిస్తే తాము సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తులు చేరవేస్తామని తద్వారా ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ ప్రజలకు సూచించారు. ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పంపిణీ కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అండగా ఉంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న అనంతరం బాధిత లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు

మొదటిపేజి తరువాయి

దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులు ప్రోత్సాహించడం, జిల్లాలో బంగారు కుటుంబాల దత్తతు ప్రక్రియ తదితర అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లుకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. వీసీలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మెటల్ క్వారీలు.. చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్నా చర్యలు తీసుకోరా?





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం నర్సాపురం వద్ద అక్రమ మెటల్ క్వారీ నిర్వహకులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, బాధిత ప్రజలు ప్రశ్నించారు. ఈవిషయంలో న్యాయం చేయండి అని అధికారులకు ఫిర్యాదు చేయడమే తప్పా? అని నరసాపురం క్వారీ బాధిత ప్రజలు నిరసన వ్యక్తం చేసారు. నర్సాపురం మెటల్ క్వారీపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావటం లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆవేదన వ్యక్తం చేసారు. రంపచోడవరం మండలం నరసాపురం వద్ద నిర్వహిస్తున్న మెటల్ క్వారీలు చట్ట విరుద్ధంగా ఉన్నాయని, అలాగే క్వారీ వలన చుట్టుపక్కల రైతులు నష్టపోతున్నారని, అంతేకాక మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయం గిరిజనేతరులు దోచుకుంటున్నారన్నారు. మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయానికి సరైన జవాబుదారీతనం లేదని, నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేస్తే దానిపై క్షేత్రస్థాయిలో సరైన దర్యాప్తు జరపకుండా ఫిర్యాదుదారులను ప్రభుత్వ కార్యాలయాలకు పిలిపించి మైనింగ్ దారులకు వత్తాసు పలుకుతూ ఏకపక్షంగా అధికారులు మాట్లాడటం సరికాదన్నారు. అంతేకాక నరసాపురంలో ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నంలో పత్రిక విలేకరులు క్షేత్రస్థాయిలో బాధితులు నుండి వివరణ తీసుకొని, న్యూస్ రాయడం వలన పత్రికా విలేకరులు, ఆదివాసుల పక్షాన పోరాడుతున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై నరసాపురం గ్రామస్తులను ఉసిగొల్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి మైనింగ్ దారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న మెటల్ క్వారీ పీసా నిబంధనలకు పూర్తి విరుద్ధంగా నడుస్తుందని, సొసైటీ క్వారికి ఎటువంటి బ్యాంక్ అకౌంట్ లేదని, దాని ద్వారా వచ్చిన ఆదాయం ఎవరు తింటున్నారో, ఎక్కడికెళు తుందో గ్రామస్తులకు తెలియదన్నారు. అదేవిధంగా తప్పుడు పద్ధతిలో అనుమతులు పొంది నడిపిస్తున్న క్వారీ నిబంధనలకు విరుద్ధంగానే ఉందని, దాని ద్వారా వచ్చే ఆదాయంలో ఇప్పటి వరకు గ్రామ అభివృద్ధికి ఒక రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు. పీసా చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ నిర్వహణ గ్రామసభ ఆమోదంతోనే జరగాలని, అదేవిధంగా ప్రతి సంవత్సరం చట్టంలోని తొమ్మిదో నిబంధన ప్రకారం సమీక్ష సమావేశం నిర్వహించాలని, కానీ మెటల్ క్వారీ మొదలైన అప్పటినుండి ఇన్ని సంవత్సరాలలో ఒక్క గ్రామసభ సమావేశం జరగలేదని, చుట్టుపక్కల రైతుల అభిప్రాయాలు తీసుకోలేదని, ఎవరు నష్టపోతున్నారు, ఎవరికి అన్యాయం జరుగుతుంది, ఎవరు లాభపడుతున్నారు అనే అంశాలు ఈ క్వారీకి సంబంధించిన మినిట్స్ లేవన్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి దర్యాప్తు చేసి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదన్నారు. అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఈరోజు నరసాపురం గ్రామంలో సంక్షోభం నెలకొందని ప్రజలే ముందుకు వచ్చి ఫిర్యాదు చేసినా అధికారులు చలించకపోతే ఇక బాధితులకు ఎవరు న్యాయం చేస్తారని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుంటే ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అవసరమైతే న్యాయ పోరాటానికి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు. కాగా ఫిర్యాదు చేసిన బాధితులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు గాని తమ గ్రామానికి వచ్చి ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం అధికారులు చేయడం లేదని నరసాపురం గ్రామ మెటల్ క్వారీ వల్ల నష్టపోతున్న బాధిత ప్రజలు ఆవేదన వ్యక్తంచేసారు. ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన భూమి సమస్య గురించి అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆ సమస్య పరిష్కారం కోసం గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తామని నోటీసులు జారీ చేసిన రెవెన్యూ అధికారులు మరి ప్రజలు అన్యాయం జరుగుతుంది న్యాయం చేయండి అని ఫిర్యాదు చేసి రెండు నెలలు దాటినా క్షేత్రస్థాయి దర్యాప్తుకు అధికారులు ఎందుకు మొహం చాటేస్తున్నారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్వారీ వల్ల నష్టపోతున్న ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. తమ సమస్యలను ఆదివాసి నాయకులకు, పత్రికా విలేకరులకు తెలియజేస్తే అప్పుడైనా అధికారులు స్పందిస్తారని అనుకుంటే ప్రజలకు న్యాయం చేయడం కోసం నిలబడిన వారిపై మైనింగ్ దారులు కొంతమంది గ్రామ ప్రజలను రెచ్చగొట్టి వారిపై అవినీతి ఆరోపణలు చేయడం దారుణమన్నారు.

# మనకోసం.. మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) సేవలు




- ఇక నుంచి ప్రజల చేతుల్లో ప్రభుత్వ సేవలు - ఇది ఒక రికార్డు
- 95523 00009 నెంబర్‌కు హాయ్ అనండి.. ఆనందంగా సేవలు పొందండి
- ద్రాక్షారామంలో అవగాహన సదస్సు, ర్యాలీలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం/ద్రాక్షారామం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలకు ఒక వరమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కార్యక్రమంపై ద్రాక్షారామం సచివాలయంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధ్యక్షతన జరిగిన అవగాహన సమావేశంలో వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మరిన్ని సేవలు ఇంటి నుంచే పొందేందుకుగాను ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకొచ్చిందని అన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వినియోగిస్తున్నందున, ప్రభుత్వం అందించే 200 రకాల ప్రభుత్వ సేవలను 95523 00009 నెంబర్ను సేవ్ చేసుకుని, మెసేజ్ చేయడం ద్వారా సేవలు పొందవచ్చును అన్నారు. చదువు లేనివాళ్ళు కూడా వాయిస్ మెసేజ్ ద్వారా ప్రభుత్వ సేవలు పొందవచ్చును అన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈ అధునాతన సౌకర్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలోనే ఇలాంటి సేవలు కేవలం మన రాష్ట్రంలోనే అందుబాటులోకి తీసుకొచ్చి అందించడం గర్వకారణం అన్నారు. మండల ప్రజా పరిషత్ అధికారిని పద్మ జ్యోతి మాట్లాడుతూ ప్రజలు ఆయా కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఇంటి నుంచే ప్రభుత్వ సేవలు పొందవచ్చును అన్నారు. మీరు జరిపిన లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ కాపీ, రసీదును డౌన్లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సర్వీసు పట్ల ప్రజల్లో అవగాహన అవసరమన్నారు. అనంతరం మన మిత్ర ప్లకార్డులతో, ఫ్లెక్సీలతో సచివాలయం నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శీను బాబు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, సంపత్, నిడదవోలు వెంకట సుబ్రహ్మణ్యం, జగతా వెంకటరమణ, కంచుమర్తి బాబూరావు, అంగన్వాడి వర్కర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 8న మహిళా భక్తులకు.. శ్రీ వారి సన్నిధి కుంకుమ, గాజులు పంపిణీ






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవిందగిరిపై తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే నిర్మాణం కాబడిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రంలో ఈనెల 8వ తేదీ శ్రావణ శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాక్షాత్తు తిరుమల తిరుపతి శ్రీవారి సన్నిధి నుండి తీసుకు వచ్చిన కుంకుమ, గాజులు, పసుపు దారం, కంకణాలు మహిళా భక్తులకు అందించబడునని ఆలయ అధికారులు నారాయణరాజు మంగళవారం ప్రకటించారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తులకు శుక్రవారం, శనివారం రెండు రోజులు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయించేందుకు అందుబాటులో ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. రంపచోడవరం పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని గోవిందగిరి శ్రీవారి సేవా బృందం కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వెంకట రామారెడ్డి విజ్ఞప్తి చేసారు.

## ఈతకోట ఎలక్ట్రికల్ ఇంజనీర్ నాగేశ్వరరావు హఠాన్మరణం

- విద్యుత్ డిపార్ట్‌మెంట్‌లో విషాద ఛాయలు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ ఇంజనీర్ చిట్టూరి నాగేశ్వరరావు మంగళవారం ఉదయం అకస్మాత్తుగా హఠాన్మరణం చెందారు. శారీరక అస్వస్థత కారణంగా ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అతని ఆకస్మిక మరణం దేవరపల్లి గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మితభాషి, మృదుస్వభావి అయిన నాగేశ్వరరావు మృతిపై పలువురు, విద్యుత్ డిపార్ట్మెంట్ కి చెందిన ఎస్.ఈ.,డి.ఈ., అన్ని మండలాల ఏఈలు, విద్యుత్తు శాఖ కార్మికులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్థివదేహాన్ని ఆయన స్వగృహానికి తరలించగా, గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు చివరి చూపు కోసం తరలివచ్చారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ తీవ్ర దుఃఖాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ఇవ్వాలని ఆకాంక్షించారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన ర్యాలీ




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వాట్సాప్ గవర్నెన్స్‌పై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని 17 గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, కూటమి నాయకులు అవగాహన ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 9552300009 నెంబర్‌ని వినియోగించుకొని 200కి పైగా సేవలను ఉచితంగా పొందవచ్చని వివరించారు. వివిధ గ్రామాల్లో సర్పంచులు, కూటమి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన వాట్సాప్ గవర్నెన్స్ అవగాహన ర్యాలీలో సర్పంచులు మెర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలి

- స్మార్ట్ మీటర్‌ల బిగింపు ఆపాలి
- ప్రజా వేదిక ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా, వినతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని, ఇళ్ళకు స్మార్ట్ మీటర్‌ల బిగింపు ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనల్లో భాగంగా మంగళవారం ఉదయం కాకినాడ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర నాయకులు జె.వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. రాజ్ కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు కూలీ సంఘం నాయకులు బొచ్చా ఏసు తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో విద్యుత్ లేకుండా మానవ జీవనం సాగించలేము కాబట్టి కార్పొరేట్ ల కన్ను విద్యుత్ రంగంపై పడిందన్నారు. దేశభక్తి గురించి ప్రగల్భాలు పలికే బిజెపి నాయకులు అదానీ లాభాల కోసమే విద్యుత్ సంస్కరణల చట్టం చేసారని విమర్శించారు. అదానీ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి చేస్తూ షరతులు విధించారన్నారు. జగన్ ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలు కూటమి ప్రభుత్వం రద్దు చేయకుండా బిజెపికి వంతపాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్‌లు బద్దలు కొట్టాలని పిలుపునిచ్చిన టిడిపి నాయకులు ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 2000 సం.లో జరిగిన విద్యుత్ పోరాటం గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల ఆందోళన గమనించి విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని, ఇళ్ళకు స్మార్ట్ మీటర్‌ల బిగింపు ఆపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసుకున్న ఒక వినియోగదారుడు తన అనుమతి లేకుండానే స్మార్ట్ మీటర్ బిగించారని, వందల్లో వచ్చే బిల్లు ఇప్పుడు వేలల్లో వస్తుందన్నారు. ధర్నా అనంతరం విద్యుత్ శాఖ కమర్షియల్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, బంగారు సత్యనారాయణ, శ్రీపాదం సత్తిబాబు, వట్టికూటి నాగబాబు,మైల అప్పలరాజు, దేవా, ఎఐటియుసి నాయకులు అనిల్ కుమార్, అబ్బులు, కాటూరి రాజు, జాన్ బాబు, వెంకటేష్, కాల్దారి ప్రసాద్, కృష్ణ, రాజు, మహిళా సమాఖ్య నాయకురాలు భవాని, పి.ఓ.డబ్ల్యు. నాయకురాలు దుర్గాదేవి, రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాద్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, సిఐటియు నాయకులు దువ్వ శేషబాబ్జీ, మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, సిహెచ్.విజయ్ కుమార్,ఆర్.తలుపులమ్మ, ఎం.హర నాధ్, నాగాబత్తుల సూర్యనారాయణ, పలివెల వీరబాబు, ఎఐసిసిటియు చిన్నబిల్లి నాగేశ్వరరావు, ఐద్వా నాయకురాళ్ళు భూలక్ష్మి, లోవ పాల్గొన్నారు.

# 9న శ్రీ సంతోషిమాత జన్మదినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సూర్యారావుపేట భారతమాత సెంటర్లో ఉన్న శ్రీ సంతోషిమాత ఆలయంలో సంతోషిమాత అమ్మవారి జన్మదిన మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 9న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ కోశాధికారి రత్న ప్రింటింగ్ ప్రెస్ అధినేత చోడవరపు వీరప్రసాద్ తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు మంద ముత్యాల మురళీశర్మ ఆధ్వర్యంలో జరుగుతోందని వివరించారు. ఆరోజు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు గోపూజతో ఈ విశేష కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అనంతరం 9 గంటలకు భక్తుల సహాయ సహకారాలతో వేద పండితులచే శ్రీ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, పంచకవ్య మహా న్యాసపూర్వ కముగా శ్రీ సంతోషిమాత అమ్మవారికి ఉపనిషత్తులతో ఏకాదశ రుద్రాభిషేకము, ఆవుపాలతో అభిషేకము జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు స్త్రీలచే సామూహిక సౌభాగ్య సుహాసిని లక్ష కుంకుమార్చన హోమములు, నీరాజనం, మంత్ర పుష్పాలు, చతుర్వేద పారాయణము, మహా ఆశీర్వచనము జరుగుతుందన్నారు. కావున భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కుంకుమ పూజ చేయించుకునే భక్తులు ముందుగా వారి పేర్లను నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. 955373 3936లో సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 8న శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం రోజున అమ్మవారికి విశేష అలంకరణ జరుగుతుందని సాయంత్రం 6 గంటలకు స్త్రీలచే సామూహిక లలిత పారాయణ ఉంటుందన్నారు.

# ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి సేవకులుగా పనిచేయాలి

- హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి సేవకులుగా పనిచేయాలని, ఆలయాలకు ధర్మకర్తలుగా నియామకం కావడం దైవ అనుగ్రహమని, ధర్మకర్తలు ఆలయాల అభివృద్ధికి , హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం మండలం నరసాపురపుపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ భవానీ శంకరస్వామి ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల్లో జరిగే కార్యక్రమాల్లో ధర్మకర్తలు సేవలు అందించాలన్నారు. భక్తులు, అధికారుల సహకారంతో ఆలయాలను అభివృద్ధి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి మంత్రి సుభాష్ పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ టేకుమూడి వెంకట రమణ, ధర్మకర్తలను వాసంశెట్టి సత్యం దుశ్శాలువాలతో సత్కరించారు. అంతకు ముందు భవానీ శంకర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కార్యక్రమంలో ముందు ధర్మకర్తల మండలి సభ్యులతో కార్యనిర్వహణాధికారి ఎస్. సత్యనారాయణ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం టేకుమూడి వెంకట రమణను ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చాట్రాది వీరలక్ష్మి, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు మీనవిల్లి దొరబాబు, టిడిపి నాయకులు చుండ్రు సూరిబాబు,వేములూరి సూర్య ప్రకాష్, కడియాల కృష్ణమూర్తి, రెడ్డి వీరబాబు, మేడీశెట్టి భద్రం, వాసంశెట్టి తాతారావు, రెడ్డి ఏడుకొండలు, ఎంపిటిసి పి.జ్ఞానలక్ష్మి, గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కార్యనిర్వహణాధికారి వి.శ్రీనివాస్, అర్చకులు మద్దిరాల శ్రీనివాస దత్తు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవంలో కొత్తపల్లి వీరబాబుకు అవకాశం



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగస్టు 7న ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి గ్రామానికి చెందిన పొన్నగంటి వీరబాబుకు ఆహ్వానం అందింది. శుక్రవారం ఆయనకు కేంద్ర చేనేత సహకార మంత్రిత్వ శాఖ నుంచి లేఖ వచ్చింది. వీరబాబు ఢిల్లీలో జరిగే వేడుకల్లో పాల్గొనడం ఇదే మొదటిసారి అవడంతో పొన్నగంటి వీరబాబు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి ఉప్పాడ చీరలు ఎగ్జిబిషన్ ద్వారా దేశమంతా స్టాల్ పెట్టడంతో ఆయనకు ఈ అవకాశం దక్కిందని పొనుగంటి వీరబాబు తెలిపారు. నేరుగా మన దేశ ప్రధానమంత్రిని కలిసే అవకాశం రావడంతో తను ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నానని ఆయన తెలిపారు.

# గోడి గ్రామంలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం గోడి గ్రామంలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో వారి స్వగృహం నందు ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం నందు జరిగింది. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరిట ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో ఇజ్రాయిల్ ప్రజలకు తెలియజేశారు. దీనికి సంబంధించి క్యూఆర్ కోడ్ పోస్టర్ను ఆవిష్కరించారు. దీన్ని స్కాన్ చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలకు వివరంగా యూట్యూబ్ ద్వారా తెలుసుకోవచ్చు. ప్రతిఒక్కరూ తమ స్మార్ట్‌ఫోన్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసం చేస్తుందో తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, ఎంపీపీ ఇళ్ళ శేషారావు, జెడ్పీటీసీ గౌతమి మహేష్, వైస్ ఎంపీపీ వడ్డీ గంగ, బళ్ల శ్యామ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి వెంకటేశ్వర రావు, గ్రామ కమిటీ సెక్రటరీ రేవుశ్రీను, కడలి ప్రాసాద్, జల్లి ఏడుకొండలు, చెవల శ్రీను, కుక్కల అర్జునరావు, సర్పంచులు రాకపు విజయలక్ష్మి, బర్రె సీతారత్నం, ఎంపీటీసీ రాజేశ్వరి, చింతా రామకృష్ణ, నాతి శ్రీను, తిక్కా ప్రసాద్, పల్లి జేమ్స్, రేవు సుందరరావు, కర్రి వెంకన్న, సాధనాల శ్రీను, ఈతకోట సతీష్, బొంతు శ్రీను, పెనుమాల విక్రమ్, నిమ్మకాయల శేఖర్, గుర్రం నాగరాజు, ఉందుర్తి ప్రసాద్, బొమ్మి ప్రసాద్, మల్లవరపు శ్రీను, బుంగ శేఖర్, బొమ్మి బాలు, నేదునూరి ప్రశాంత్, అకుమర్తి దుర్గారావు, వైకాపా నాయకులు మరియ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీ

**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయితీ పరిధిలో కుంపట్ల కాలనీ వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీ నిర్వహించడమైనది. సదరు కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతు దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సుమారు 200కి పైగా సేవలు సద్వినియోగం చేసుకోవచ్చును అని ప్రజలకు తెలియజేసినారు. సదరు కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు అయిల వెంకట నాగేశ్వరరావు, చింతం శ్రీనివాస్, పొట్టుపోతు పోచమ్మ, సొసైటీ డైరెక్టర్ మొయిల గణపతి, దొమ్మేటి రాధాకృష్ణ, గ్రామకమిటీ అధ్యక్షులు రోళ్ళ శ్రీను, పొట్టుపోతు దుర్గారావు, పంచాయితీ కార్యదర్శి బి.ఆదిశంకరం, గ్రామ సచివాలయం ఉద్యోగులు, పంచాయితీ గ్రేడ్ 5 కార్యదర్శి డి.బాబ్జీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి






**– వేడుకల నిర్వహణకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**– జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆగస్టు 15వ తేదీన కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించ తలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టరేట్ కోర్టు హాలులో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు.పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 6వ తేదీలోగా పంపించాలని అన్నారు.ఆయాశాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించి నవారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని సూచించారు. అవార్డుకు గౌరవం పెరిగే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని మాత్రమే గుర్తించి పేర్లను ఈ నెల 7 వ తేదీలోగా పంపించాలని సూచించారు. నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం,ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాలవారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని,సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం అవుతారని, ఆ మేరకు సీటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉపముఖ్య మంత్రి చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,డిఆర్ఓ జె.వెంకట్రావు, పాల్గొన్నారు.

# తుని, ప్రత్తిపాడు నియోజకవర్గల ఇన్చార్జిగా కుండల



**– భాజపా బలోపేతానికి సంస్థాగతంగా కృషి చేస్తా : సాయి కుమార్ యాదవ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వచ్చే 2029 ఎన్నికల్లో భాగంగా సంస్థ గతంగా భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అడుగులు వేస్తుంది అందులో భాగంగానే ఇటీవల కాకినాడ జిల్లా కార్యవర్గాన్ని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. జిల్లా అధ్యక్షులుగా బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యవర్గం చురుగ్గా పనిచేస్తుంది. తుని ప్రత్తిపాడు నియోజక వర్గాల ఇన్చార్జిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన కుండల సాయి కుమార్ యాదవ్ జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపడుతూ అదనంగా ఈ రెండు నియోజకవర్గాల్లో ఇన్చార్జిగా కూడా పార్టీ బాధ్యతలు అప్పగించడం జరిగింది.

ఈ సందర్భంగా కుండల సాయి కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తానని కాషాయ జెండాను రెపరెపలాడిస్తానని ఆయన అన్నారు. ఈ పదవి రావడం పట్ల జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావుకి, రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పార్లమెంట్‌లో నావికులకి మద్దతుగా సానా సతీష్ బాబు గళం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో విధులు నిర్వహిస్తున్న భారతీయ నావికుల భద్రత మరియు సంక్షేమంపై పార్లమెంటులో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు కీలకంగా ప్రశ్నలు అడిగారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నావికులు ఎదుర్కొం టున్న ఘటనలను ఆయన ప్రస్తావించారు. ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర పోర్ట్‌లు, షిప్పింగ్ మరియు వాటర్‌వేస్‌ల మంత్రిత్వ శాఖ వెల్లడించిన ప్రకారం, గత ఐదేళ్లలో మొత్తం 247 మంది భారతీయ నావికులు మరణించినట్లు, 129 మంది గల్లంతైనట్టు రికార్డు చేశారు. వీరంతా విదేశీ జెండా ఉన్న నౌకలు లేదా అంతర్జాతీయ జలాల్లో పనిచేసే భారతీయ నౌకలపై విధులు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 2021 నుంచి 2024 మధ్యకాలంలో 23 మంది నావికులు మృతి చెందినట్లు, 5 మంది గల్లంతైనట్టు ప్రభుత్వం వెల్లడించింది. 2025లో (జూలై 31 వరకు) ఏ మృతి లేదా గల్లంతు ఘటనలు నమోదుకాలేదు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు చట్టపరమైన, లాజిస్టికల్, ఆర్థిక సహాయాన్ని అందించేందుకు పలు యంత్రాంగాలతో సమన్వయం చేస్తోంది. వీటిలో ఫ్లాగ్ స్టేట్లు, పోర్టు అధికారులు, భారత రాయబార కార్యాలయాలు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ వంటివి ఉన్నాయి.

ఇలా బాధిత కుటుంబాలకు మద్దతుగా ప్రామాణిక విధానాల తయారీ పూర్తయింది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, నావికుల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం వెరిఫికేషన్, ఫిర్యాదు పరిష్కారం, నియామక సంస్థల పర్యవేక్షణ, బయోమెట్రిక్ నావికుల గుర్తింపు కార్డులు, అలాగే ఈ-గ్రీవెన్స్, ఈ-మైగ్రేట్ వ్యవస్థల ద్వారా ఎమిగ్రేషన్ మానిటరింగ్ వంటి పటిష్ట చర్యలు తీసుకుంటోంది.సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్న ద్వారా భారత నావికుల సంక్షేమం మరియు భద్రతపై, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారి సమస్యలపై, కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం ఉంగ్రాజవరం మండలం వెలగదుర్రుకు చెందిన ముదునూరి సతీష్ వర్మ, పుష్పవతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి సుప్రభాతం అందించారు.

## రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలి

**– తణుకు మండలం దువ్వలోని దానేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రార్థించిన మంత్రి కందుల దుర్గేష్**
**– దువ్వ దేవస్థానంలో మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన కాపవరం మాజీ వైస్ ఎంపీపీ నందిప చక్రవర్తి.. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దుర్గేష్ ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కుకొని నేడు ఆ మొక్కుబడి తీర్చుకున్న మాజీ వైస్ ఎంపీపీ**



**తణుకు, మేజర్ న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మంత్రి కందుల దుర్గేష్ కాంక్షించారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలంలోని దువ్వ గ్రామంలో శ్రీ దానేశ్వరి అమ్మవారిని మంత్రి కందుల దుర్గేష్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు మంత్రి దుర్గేష్‌కు ఘన స్వాగతం పలికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అమ్మవారికి ప్రీతిపాత్రమైన కలువపూలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్‌ను పెరవలి మండలం కాపవరం గ్రామస్థులు, మాజీ వైస్ ఎంపీపీ నందిప చక్రవర్తి కలిశారు. మంత్రి కందుల దుర్గేష్ ఎన్నికల్లో విజయం పొందితే తాము దానేశ్వరి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటామని ఈ సందర్భంగా ఆ మొక్కును తీర్చుకోవడానికి వచ్చామని తెలిపారు. అనంతరం మంత్రి దుర్గేష్‌తో కలిసి మొక్కుబడిని తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జ్ఞానాన్ని ప్రసాదించే దేవి దానేశ్వరి అమ్మవారని అన్నారు. కోరిన కోరికలు తీర్చే అమ్మవారి ఆశీస్సులు రాష్ట్రంపై మెండుగా ఉండాలని కోరుకున్నానన్నారు. తనపై అభిమానం చూపించిన ప్రతి ఒక్కరినీ పేరుపేరున మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.ప్రజల నమ్మకాన్ని గెలిపించేలా, రుణం తీర్చుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. అంతకుముందు దువ్వ గ్రామానికి విచ్చేసిన మంత్రి దుర్గేష్ కు స్థానిక కూటమి నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

# పేకాట శిబిరంపై దాడి

**– ముగ్గురు అరెస్ట్**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని కట్టుంగ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు.

ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.2100లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

# రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**– ఐటీడీఏ పిఓ కట్టా సింహాచలం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మారేడుమిల్లి మండలం దేవరపల్లి గ్రామంలోని రబ్బరు ప్రొసెసింగ్ యూనిట్ ప్రాంగణంలో రబ్బరు రైతులతో సమావేశం నిర్వహించారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, కొట్టాయం రబ్బరు బోర్డు కమిషనర్ సుజి, రబ్బర్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వసంత్ గేసన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు రబ్బరు మొక్కలు వేసుకుని వారి ఆర్థిక స్థితిగతులు మార్చుకునే విధంగా రబ్బరు బోర్డు సహాయ సహకారాలు అందించాలన్నారు. వచ్చే సంవత్సరం నుండి ఈ ఏరియాలో రబ్బరు నర్సరీ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రబ్బరు రైతులు ప్రొసెసింగ్ రోలర్స్ కావాలని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని, రోలర్లు ఎక్కడ ఏర్పాటు చేయాలో కమిటీ ద్వారా గుర్తించి రబ్బరు రోలర్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఐటీడీఏ ద్వారా సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రబ్బరు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వసంత గేసన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఈ ప్రాంతంలోనే రబ్బరు ప్లాంటేషన్ ఉందన్నారు. ఈ ప్రాంతంలోనే రబ్బర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రబ్బరు సొసైటీలు అభివృద్ధి చెందే విధంగా రబ్బర్ బోర్డు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కేరళ నుండి ఈ ప్రాంతానికి ఒక రబ్బరు మొక్క తీసుకురావాలంటే 102 రూపాయల నుండి 104 రూపాయలు ఖర్చవుతుందని, కానీ ఈ ప్రాంతంలోనే రబ్బరు నర్సరీ ఏర్పాటు చేస్తే ఒక మొక్కకు 40 రూపాయల నుండి 50 రూపాయలు ఖర్చవుతుందన్నారు. రబ్బరు బోర్డు ద్వారా రబ్బరు సీట్లు తయారు చేసే విధంగా అనేకమంది సైంటిస్టులు పరిశోధనలు చేసి పనిచేయడం జరిగిందన్నారు. ఒక్క సంవత్సరంలో ఇతర ప్రాంతాల నుండి 90 కోట్ల మెట్రిక్ టన్నుల రబ్బరు దిగుమతి చేయడం జరుగుతుందన్నారు. రబ్బరు రైతులు ఏడు సంవత్సరాల పాటు చిన్నపిల్లల వలె రబ్బరు మొక్కలు కాపాడుకుంటే సుమారు 40 సంవత్సరాలపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునన్నారు.రబ్బరు తోటల దగ్గర అంతర్ పంటలు వేసుకోవచ్చునని, ఇందుకు ఐటీడీఏ ద్వారా అంతర పంటలకు తోడ్పాటు అందించాలన్నారు. రబ్బరు రైతులకు వారి పిల్లల చదువులకు, పెళ్ళిలకు రబ్బరు బోర్డు ద్వారా ప్రోత్సాహాలు ఉన్నయని, ఈ వివరాలు తెలుగులో ప్రింట్ చేసి రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. కొట్టాయం రబ్బరు బోర్డ్ కమిషనర్ డాక్టర్ సుజి మాట్లాడుతూ రబ్బరు మొక్కలకు ఎరువులు వేసుకుంటూ సంరక్షించుకుంటే రానున్న తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వవచ్చు అన్నారు. సీజన్లో ప్రతిరోజు రబ్బర్ పాలు ఎలా తీయాలో చాలామంది రైతులకు రబ్బరు బోర్డు ద్వారా కొట్టాయంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రబ్బరు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రబ్బరు బోర్డ్ జాయింట్ డైరెక్టర్ పి.ఆర్ముగం, మారేడుమిల్లి జడ్పిటిసి సభ్యులు గొర్లె బాలాజీ బాబు, రబ్బరు బోర్డు ఏడివోలు సుశాంత్ కుమార్ నాయక్, డాక్టర్ సుశీల్ కుమార్, పిహెచ్ఓ దేవదానం, గోవిందస్వామి, రబ్బర్ బోర్డు క్షేత్రస్థాయి అధికారి సాల్మన్ రాజ్,రబ్బర్‌బోర్డు ఇంజనీర్లు,రబ్బరు రైతులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక ఆరోగ్యం

**– టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్**

**– ఘనంగా కాకినాడ కింగ్స్ లోగో, జెర్సీ ఆవిష్కరణ**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** క్రీడలు ఆరోగ్యాన్ని ధృడత్వమే కాకుండా శరీరం మంచి పట్టుత్వం కలిగి ఉంటుందని తద్వారా ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతోందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో కాకినాడ కింగ్స్ లోగో, జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నవీన్ మాట్లాడుతూ గతంలో క్రీడాకారులు వయసు మీరినా అవకాశం వచ్చేది కాదని ప్రస్తుతం ఉన్న వాళ్లకి ఏపీఎల్, ఐపీఎల్ అనే టోర్నమెంట్లు ఉపయోగంగా ఉంటున్నాయన్నారు. విద్యార్థులు టీవీ, సెల్ ఫోన్లకు అధిక ప్రాధాన్య ఇవ్వకుండా ఒత్తిడి లేని విద్యను అభ్యసించి క్రీడల్లో రాణించాలన్నారు.

కాకినాడ కింగ్స్ పేరుతో మనకు ఒక క్రికెట్ జట్టు ఏర్పాటు కావడం ఆనందదాయకమని నవీన్ చెప్పారు. ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులకు తగు సౌకర్యం కల్పిస్తామని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాకినాడ కింగ్స్ ఫ్రాంచైజీ యజమానులు పుట్టా శరత్, అవినాష్, ఈవెంట్ ఆర్గనైజర్ కామిరెడ్డి రాజేష్, ఎల్.టిక్కూ, బన్నీ, తోట సుబ్బారావు నాయుడు, కాకినాడ కింగ్స్ క్రికెట్ కెప్టెన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ.. వామపక్షాలు నిరసన ప్రదర్శన, ధర్నా

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజా వేదిక ఆధ్వర్యంలో రంపచోడవరంలో మంగళవారం నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. కరెంట్ బిల్లులలో ట్రూ అఫ్ చార్జీల పేరుతో వసూలు చేస్తున్న అదనపు భారాలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగింపు రద్దు చేయాలని, విద్యుత్ రంగంలో స్వదేశీ, విదేశీ కార్పొరేట్ల కు లాభాలు చేకూర్చి, ప్రజలపై భారాలు మోపే సంస్కరణలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కేంద్రాలలో ధర్నాలు, ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేయాల్సిందిగా వామపక్ష ప్రజావేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం (ఆం.ప్ర), అఖిల భారత రైతుకూలీ సంఘం, సి.పి.ఐ.(ఎం) పార్టీ, పిఓడబ్ల్యూ నాయకత్వంలో రంపచోడవరంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి అంబేద్కర్ సెంటర్, ఐటీడీఏ మీదుగా విద్యుత్ స్టేషన్ వరకు ఎర్ర జండాలతో ఊరేగింపు నిర్వహించారు. మధ్యలో అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించి, నినాదాలు చేశారు. నిరసన ప్రదర్శన అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర ధర్నా చేపట్టారు. అనంతరం విద్యుత్ ఈఈ అందుబాటులో లేకపోవడంతో ఏ.డి.ఇ. కు వినతిపత్రాన్ని అందచేసారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత



రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కుంజ దూలయ్య, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాటి బుల్లబ్బాయి, రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వంజం జోగారావు, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వేట్ల సత్యనారాయణ, పోలిన వెంకటకృష్ణ, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు పల్లాల లచ్చిరెడ్డి, పిఓడబ్ల్యూ నాయకురాలు అనసూయ, బాలురెడ్డి, వేట్ల శ్రీరాములు, ఐ.రమణ నాయకత్వం వహించారు.

## 2026లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

**– డిఇఓ రమేష్**


**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** యుడైస్, ఎన్‌రోల్‌మెంట్, డ్రాప్‌బాక్స్ విద్యార్థుల గురించి డిఇఓ పి.రమేష్, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా పిఠాపురం బిఎంఆర్ స్కూల్ నందు డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ అధ్యక్షతన మంగళవారం విద్యాశాఖకు సంబంధించి పలు అంశాలపై డిఇఓ సమీక్షించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ ఎన్‌రోల్‌మెంట్, డ్రాప్ బాక్స్ విద్యార్థుల గురింఇ యుడైస్ నందు నూతనంగా వచ్చిన మార్పులు, 10వ తరగతి విద్యార్థులు నామినల్ రోల్‌కు యుడైస్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. అలాగే 2025 మార్చ్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం, 2025–26 విద్యార్థుల సన్నద్ధత గురించి చర్చించడం జరిగింది. హెచ్‌ఎంలకు సంబంధించి ఆయా పాఠశాలల విద్యార్థులు తక్కువ ఉత్తీర్ణత సాధించిన ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా రివ్యూ చేయడం జరిగింది. టీచర్స్ హ్యాండ్‌బుక్స్, ఫార్మేటివ్ –1 దీనికి సంబంధించి సిలబస్ పూర్తి గురించి, ఎఫ్‌ఎల్‌ఎన్ అమలు గురించి, ప్రధానోపాధ్యాయులు తీసుకున్న చర్యలపై డిఇఓ సమీక్షించడం జరిగింది. 2026 మార్చ్ నెలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. 6 నుండి 9 వరకు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలన చేసి, ప్రత్యేక రెమెడియల్ శిక్షణ చేపట్టాలని డిఇఓ తెలిపారు. ఎఫ్–1 పరీక్షలలో మూల్యాంకనం గురించి జాగ్రత్తలు డిసిఇబి కార్యదర్శి వెంకట్రావు వివరించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు, డివైఇఓ కార్యాలయ సిబ్బంది మస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సిసిఆర్‌సి కార్డుల ప్రగతిపై తహశీల్దార్ సమీక్ష



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణ, మండలంలోని నీటి తీరువా పన్నుల వసూళ్ళపై తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ వీఆర్వోలతో సమీక్షించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటలక్ష్మీ వీఆర్వోలతో నీటి తీరువా పన్నుల వసూళ్ళ లక్ష్య సాధనలో త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. అలాగే సిఆర్‌సి కార్డుల ప్రగతిపై సమీక్షించడం జరిగింది. మండలంలో కొత్తగా ధరఖాస్తు చేసుకున్న ఇంటి ధరఖాస్తుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ రమణ, వీఆర్వోలు వాకాడ శ్రీనివాస్, సునీత, అక్షయ్, ప్రసాద్, అప్పారావు, బంగారమ్మ, వెంకటేశ్వర్లు (చదలాడ), నరేష్, వెంకటలక్ష్మీ, కిరణ్, హర్ష, వీర్రాజు, వెంకటేశ్వరరావు, మిరియాల యేసుప్రసాద్, సులోచనరాణి, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో నేడు జాబ్ మేళా



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రతిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా వెల్లడించారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ప్రభుత్వ కళాశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహించబడుతు ందని సుమారు 10 కంపెనీలు ప్రతినిధులు హాజరవుతారు అన్నారు. యువతీ యువకులు తమ విద్యార్హత పత్రాలుతో హాజరు కావాలని ఆమె కోరారు. తర్వాత పది కంపెనీలలో వివిధ విభాగాలకు చెందిన 200 నుంచి 500 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు ఆమె చెప్పారు. ఈ సదవకాశాన్ని వినియోగి ంచుకుని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.

# కాట్రావులపల్లిలో మెగా రక్తదాన శిబిరం...



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఎన్ఆర్ఐ కల్లేపల్లి రాజేష్ పుట్టినరోజు పురస్కరించుకుని పసుపులేటి పవన్ ఆధ్వర్యంలో అభిమానులు కాట్రావులపల్లి సేవా సమితి సభ్యులు శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ సంయుక్త సహకారంతో రక్తదానం శిబిరం నిర్వహించారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లిలో ఎన్ ఆర్ ఐ కల్లేపల్లి రాజేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీం రాజేష్ కమిటీ సభ్యులు పసుపులేటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో రాజా విలాస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన మెగా రక్త శిబిరం లో అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. కాకినాడకు చెందిన శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ సభ్యులు, కాట్రావులపల్లి సేవా సమితి సభ్యులు సమక్షంలో 86 మంది యువకులు రక్తం దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో వైద్యులు వారి నుంచి రక్తాన్ని సేకరించారు. ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు రొట్టెలు ,అలాగే ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు అందించారు. జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కల్లేపల్లి రాజేష్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ వ్యాపార రీత్యా అమెరికాలో ఉంటున్న రాజేష్ సొంత గ్రామానికి ఎన్నో సేవలు చేస్తున్నారన్నారు అలాగే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగులు చేసే యువత గ్రామ అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు రాజేష్ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కల్లేపల్లి రాజేష్ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. మూల గ్రామంలో 100 మంది పైగా యువకులు రక్తం ఇచ్చేందుకు ముందుకు రావడం సాధారణ విషయం కాదన్నారు. కల్లేపల్లి రాజేష్ పై ఉన్న అభిమానమే ఎంతో వారు ప్రాణదాతలుగా నిలిచారన్నారు. రాజేష్ టీం పవన్ మాట్లాడుతూ కల్లేపల్లి రాజేష్ గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన పుట్టినరోజును ఆమె యువకులంతా ప్రత్యేకంగా చేయాలనుకున్నామన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ట సుగుణరావు,మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య ,నీటి సంఘం అధ్యక్షులు కంటే రామారావు, బూరుగుపూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర, తోలాట వీరబాబు, కాట్రావులపల్లి సేవా సమితి సభ్యులు మద్దూరి ప్రసాద్, శ్ సుంకర తారక్, పార్ని వేణు, కర్రీ శ్రీనివాస్ రెడ్డి, సముద్ర ఫ్లెక్స్ అండ్ ప్రింటింగ్ గణేష్ సభ్యులు అధిక సంఖ్యలో జన సైనికులు టీం రాజేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కింగు జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు జారీలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కొత్తపేట నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు.మంగళవారం కొత్తపేట ఆర్డీవో కార్యాలయం వద్ద జర్నలిస్టులు దినోత్సవం సందర్భంగా జర్నలిస్టుల ఎదుర్కొంటున్న డిమాండ్లతో ఆందోళన చేపట్టారు.జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులను రెన్యువల్ చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీనియర్ రిటైర్మెంట్ జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిణి శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు.వర్కింగు జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని కోరారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని,విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరవలి వెంకటేశ్వరరావు,



కార్యవర్గ సభ్యులు దేగల బాబీ,నామాడి శివాజీ,ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు,కొండేటి గంగాధర్,సీనియర్ జర్నలిస్ట్లు కుంపట్ల త్రిమూర్తులు, జగతా రాంబాబు, పెనుమళ్ల నాగు, దారపురెడ్డి సాయి మెహర్, అడపా ప్రసాద్, ముదునూరి ప్రసాదరాజు, చోడపనీడి ఏసు, తక్కెళ్ల అర్జున్, శ్రీఖాకోళ్లపు బాబీ, బొరుసు సాయి, ఏపీయుడబ్ల్యూజే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై తహసీల్దార్‌కి వినతిపత్రం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కమిటీ, స్వాతి ప్రసాద్ ఆదేశాల మేరకు ఏలేశ్వరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ నుండి ప్రధాన రహదారి మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఇంచార్జ్ తహసీల్దార్ పొన్నాలుకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం జర్నలిస్టుల డిమాండ్స్ డే ని పురస్కరించుకుని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు స్వర్ణపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు జారీ చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అక్రిడేషన్లు లేకపోవడంతో జర్నలిస్టులు పలు సదుపాయాలు పొందలేకపోతున్నారని చెప్పారు. పాత అక్రిడేషన్ల గడువును పలుమార్లు పొడిగిస్తూ కొత్త అక్రిడేషన్లు జారీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. దీనితో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ లేకపోవడమే కాకుండా వారికి ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇప్పటికీ కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే మూడు విడతలుగా అక్రిడేషన్ల గడువు పొడిగించుకుంటూ వచ్చినట్లు వివరించారు. ఆగస్టు 31తో మరోసారి గడువు ముగిస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం, పక్కా గృహ నిర్మాణం, ఆరోగ్య భీమా తదితర సౌకర్యాలు కల్పించాలని జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో కుంపట్ల ప్రసాద్,సాలా మల్లికార్జునరావు, ముప్పల శ్రీను, పారేపల్లి గంగా ప్రసాద్, దాసరి కృష్ణ, గొల్లపల్లి రాజబాబు, పోతుల లావరాజు, ఆకుల శివాజీ, రాచర్ల రమేష్, శిడగం మాధవ తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు తమ విధి నిర్వహణ సక్రంగా చేస్తున్నారా లేదా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన పనులను చేస్తున్నారా లేదా అని తెలుసుకునేందుకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం పలుచోట్ల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి సుపరిపాలన ఫలాలు సామాన్య ప్రజలకు అందేలాగా అన్ని విధాలా ప్రయత్నిస్తాం దని, సామాన్య ప్రజల బాగోగులను చూడాల్సిన అధికారుల పనితీరుని ఒకసారి తనిఖీ చేశామని కుతుకులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పై అక్కడ పనిచేస్తున్న సిబ్బందిపై ఎలాంటి ఆరోపణలు రాలేదని వారి పనితీరు బాగున్నదని అక్కడికి వచ్చిన రోగులు తెలియజేశారని తాను చేసిన తనిఖీల్లో కూడా ఎలాంటి అవకతవకలు కనపడలేదని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగ్గా లేదని పలు ఫిర్యాదులు రావడంతో వాటిని కూడా ఆయన పరిశీలించారు. ఒక కేంద్రంలో పనితీరు మోస్తరుగా ఉన్నప్పటికీ మరొక అంగన్వాడీ కేంద్రంలో పనితీరు చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉందని పిల్లలకు బాలింతలకు అందాల్సిన నిత్యావసరాలు సరిగా అందించట్లేదని ఈ విషయంపై అంగన్వాడీ టీచర్లను పనితీరు మెరుగవ్వాలని హెచ్చరించినారు. పనితీరు మార్చుకోకుంటే సహించేది లేదని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా దీనిపై సిడిపిఓ ను సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా కుతుకులూరు గ్రామపంచాయతీ లోని పలు సమస్యలు ఆయన దృష్టికి రాగా వాటి వివరాలు అడిగి తెలుసుకుని, వాటిపై తగిన పరిష్కారం త్వరలోనే చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుతుకులూరు గ్రామ సర్పంచ్, ఎన్డీఏ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పసలేని ఆరోపణలు సరికాదు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి నిరాధార ఆరోపణ చేస్తున్నారని, పసలేని ఆరోపణలు చేయడం ప్రతిపక్ష నేతకు సరికాదని బ్రాందీ షాపుల యజమానులు అన్నారు. ఈ సందర్భంగా అనపర్తి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ మైలేజ్ కోసం మాజీ ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని అన్నారు. బ్రాందీ షాపులలో ప్రస్తుత శాసనసభ్యులకు వాటా వెళుతుందని ఆయన నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని బ్రాందీ షాపుల విషయంలో ప్రస్తుత ఎమ్మెల్యే జోక్యం చేసుకోవడం లేదని, వ్యాపారం మొదలు పెట్టిన క్షణం నుంచి కూడా ఎలాంటి అవకతవకలు పాల్పడకూడదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం అమ్మాలని, ప్రజలకు ఏ విధమైనటువంటి ఇబ్బంది కలగకూడదని ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారని బ్రాందీ షాపుల యజమానులు తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం అమ్ముకుని జేబులు నింపుకున్నది మీరని, నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుకున్నారని, దెయ్యాలు వేదాలు వల్లించినట్టు మీరు మద్యం గురించి మాట్లాడటం బాగోలేదని, అయ్యా మాజీ ఎమ్మెల్యే ఈ విషయంలో మీరు ఎంత ప్రయత్నించినా మీకు మైలేజీ రాదని పసలేని నిరాధరణ ఆరోపణలు చేస్తూ మీ విలువను మీరు తగ్గించుకుంటున్నారని ఇది మానుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి, కొవ్వూరి వెంకటరామారెడ్డి, తమలంపూడి సురెడ్డి, భాస్కర్ రెడ్డి( బాసి), తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్.కె పాలెంలో ఉపాధి హామీ తనిఖీ బృందం పర్యటన



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం మండలం ఎఫ్ కే పాలెంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ డైరెక్టర్ జి. శ్రీకాంత్ పర్యవేక్షణలో సామాజిక తనిఖీ బృందం వారు పర్యటించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ ద్వారా గ్రామస్థాయిలో వేతన దారులకు ఉపాధి హామీ పథకం యొక్క హక్కులు, సౌకర్యాలు గురించి మరియు రాజీలేని అంశాల గురించి వేతన రేటు రూ. 307/-లు గురించి మరియు ఎంపిక చేయబడ్డ 94 రకాల పనులు గురించి పనుల ప్రాముఖ్యత గురించి ర్యాలీ నిర్వహించి, గ్రామీణ భాగస్వామ్య మూల్యాంకనం (పిఆర్ఏ మ్యాప్) ద్వారా అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్క కుటుంబం 100 రోజులు పని పూర్తి చేసుకొని వారి జీవనోపాధిని మెరుగుపరుచుకునేటట్టు చేయటానికి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ముందుగా గ్రామములో ఉపాధి శ్రామికులు మరియు గ్రామ పెద్దలు రైతులు అందరితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో సామాజిక పటము మరియు వనరుల పటము ద్వారా ఏ పనులు చేపట్టడం జరిగింది ఇంకా ఏ పనులు చేపట్టాలని వివరించారు. గ్రామసభ ద్వారా అవగాహన కార్యక్రమం చేపట్టి రూ. 307/- రూపాయలు వేతనం వచ్చేటట్టు అవగాన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ బృందం, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియుగ్రామ నాయకులు, పంచాయతీ కార్యదర్శి ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ కార్యాలయం ముట్టడి

**– విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందించిన అఖిలపక్ష నాయకులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పిలుపులో భాగంగా అదాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ కరెంటు బిల్లులు తగ్గించాలనే నినాదంతో పిఠాపురం అఖిలపక్ష నాయకులు ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తూ అసిస్టెంట్ ఇంజనీర్ వారికి వినతి పత్రం అందించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మీడియాతో మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరు సరైనది కాదని, స్మార్ట్ మీటర్ అంటే ఏంటో తెలియకుండా బిగింపు చర్యలు చేపట్టడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారపక్షంలో వచ్చాక మరో మాట మాట్లాడడం కూటమి ప్రభుత్వానికి తగదని, సామాన్య ప్రజలకు అర్థం కాని ఈ స్మార్ట్ మీటర్లు బిగించడం సరికాదన్నారు.

ప్రీపెయిడ్ పద్ధతిలో బిల్లులు చెల్లించడం, ప్రజలకు సౌకర్యం కాదని, ఇప్పటికైనా స్మార్ట్ బిగింపు నిలుపుదల చేయాలని, బిగించిన స్మార్ట్ మీటర్లు తొలగించాలని, లేని పక్షంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మాదేపల్లి సత్యానందరావు, సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నక్క శ్రీనివాసరావు, ప్రత్యేక ప్రతిభావంతుల పట్టణ అధ్యక్షులు పేపకాయలు ప్రసాద్, అరుణ్, ప్రదీప్, ఒడిసెల ప్రసాద్, పెదపాటి సత్తిబాబు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా పవిత్రోత్సవాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** భక్తులు అర్చకులు వల్ల జరిగే దోషాల నివారణార్థం చేపట్టిన పవిత్రోత్సవాలు రెండవ రోజు మంగళవారం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శోభాయమానంగా జరుగుతున్నాయి. పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, ప్రోక్షణ పవిత్ర ప్రతిష్ఠ, ప్రధాన హెూమములు, అష్ట కళాశారాధన, మహాస్నపనము, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం స్వస్తి వాచనము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, ప్రధాన హెూమములు, పవిత్ర ఆరోహణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను తిలకించారు. ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు పర్యవేక్షించారు.


# రెవెన్యూ అంశాలపై సమీక్ష

**– ప్రజల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి**
**– ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్**



**రాజానగరం, మేజర్ న్యూస్ :** రాజానగరం మండల పరిధిలోని రెవెన్యూ అంశాలపై క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దారు కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ, సి సి ఆర్ సి కార్డులు, రేషన్ కార్డుల పంపిణీ, వాటర్ ట్యాక్స్, జీవో 23 అమలు , అన్నదాత సుఖీభవ, ఆధార్ సీడింగ్ లో తలెత్తుతున్న లోపాలు తదితర ముఖ్యమైన రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న భూమిలేని నిరుపేదలు నివాస స్థలాల కోసం సమర్పించిన అర్జీలను పరిశీలించి, అవసరమైన భూములను గుర్తించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. అలాగే, స్వామిత్వ పథకం మరియు రీ-సర్వే ప్రక్రియలపై సమాంతరంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ పథకాల అమలులో పారదర్శకత, వేగవంతం చేయాలన్నారు."ప్రజలతో నేరుగా సంబంధమున్న రెవెన్యూ శాఖ అధికారులు విధుల్లో నిబద్ధత, స్పందన తత్వంతో పనిచేయాల్సి ఉందన్నారు. ప్రజల విశ్వాసం ప్రభుత్వ విధానాల విజయానికి పునాది" అని రెవెన్యూ డివిజనల్ అధికారి పేర్కొన్నారు. ప్రతి రోజు మీ లాగిన్ లో క్లియర్ చెయ్యవలసిన అంశాలను పరిశీలించి తదుపరి చర్య కోసం పై అధికారులకి, లేదా సంబంధిత అధికారులు పంపాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో వి ఆర్ వో వ్యక్తిగత బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమీక్షలో మండల తహసీల్దారు జి ఎల్ ఎస్ దేవి, డిప్యూటీ తహసీల్దార్లు, వి ఆర్ వో లు ఇతర రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక గండేపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేపట్టారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడిటేషన్ లు వెంటనే జారీ చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి వెలిది వెంకటరత్నం(బాబులు), ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లూరి ప్రదీప్, గండేపల్లి మండల ప్రధాన కార్యదర్శి నేదూరి శ్రీధర్, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు వట్టూరి వీరబాబు,వల్లభ శెట్టి శ్రీనివాస్, గొల్లవిల్లి అప్పలరాజు(బాబీ), జోడ చైతన్య,కొత్త గళ్ళ శ్రీనివాస్, లంజపల్లి శ్రీను,బూరా విజయకుమార్, శ్రీను,అరుణ పాల్గొన్నారు.

### వడ్లమూరులో శ్రీవిజయదుర్గ అమ్మవారి ఆలయం వద్ద

**- త్రయాహ మహత్సవములు**




**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయం వద్ద శ్రావణ పౌర్ణమి సందర్భంగా త్రయాహా మహెూత్సములు ఈ నెల 9 నుండి 11 వరకు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఈ అమ్మవారి ఆలయం పున:నిర్మాణం అనంతరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ త్రయాహా మహెూత్సవములు నిర్వహించడం జరుగుతు ందని, ఈ మహెూత్సవాలలో వడ్లమూరు పరిసర ప్రాంతాల పలు భజన సమాజలు పాల్గొని త్రయాకాహం నిర్వహించ బడునని, కావున గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల పరిసర గ్రామాల ప్రజలు ఈ మహెూత్సవాలలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, ఆలయ నిర్వాహకులు మద్దిపూడి సాయిరామ్, బండారు శివలు తెలిపారు.

## నూతన సబ్ కలెక్టర్‌గా శుభం నొక్వల్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ గా ఐఏఎస్ అధికారి శుభం నొక్వల్ ను ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేసిన కేఆర్ కల్పశ్రీ ను బదిలీ చేసినా ఇంకా పోస్టింగ్ చూపించలేదు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన 2024 ఐఏఎస్ బ్యాచ్ అధికారి శుభం నొక్వల్ ను రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** కాపవరం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఉండ్రాజవరం గ్రామానికి చెందిన ఉచ్చుల వెంకన్న, తండ్రి: వీరయ్య, 27 సం. అను అతను ఆగస్టు 4 వ తేది రాత్రి 9.45 గం సమయంలో కాపవరం బందువుల ఇంటికి వెళ్ళి తిరిగి ఉండ్రాజవరం వెళుతుండగా కాపవరం హెచ్పి పెట్రోల్ బంక్ సమీపములో మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న కిలో మీటర్ రాయిని డీకొని తలకు బలమైన దెబ్బలు తగిలినట్లు, తణుకు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించగా అప్పటికే చనిపోయినట్లు, మృతుని తండ్రి అయిన వీరయ్య ఫిర్యాదు పై పెరవలి ఏఎస్ఐ సూర్య చంద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.